# నూతన సంవత్సర ప్రసంగాలు - 1

ఈ లోకములో నూతనమైనది యేసు ప్రభువు మన కొరకు ప్రతిష్టించిన మార్గమే నూతనమైనది - హెబ్రీ 10:19; ఆ ఏర్పరచబడిన మార్గము గుండా నీవు వెళితేనె నీ జీవితం నూతనంగా ఉంటుంది.

## మనము కలిగి ఉండవలసిన నూతనమైనవి ఏమిటి

- " నూతన స్వభావము కలిగి ఉండాలి". - తీతు 3:5
- " అంతరంగ పురుషుడు దినదినము నూతనంగా ఉండాలి". - 2 కొరింథీ 4:16
- " నూతన హృదయం కలిగి ఉండాలి". - యెహెజ్కేలు 18: 31
- "నూతన ఆత్మను కలిగి ఉండాలి" - యెహెజ్కేలు 11:19
- "నూతన బలం పొందుకోవాలి". - యెషయా 41: 1
- "నూతనమైన స్థిరమైన మనస్సు కలిగి ఉండాలి". - కీర్తనలు 51: 10
- "నూతన కీర్తనలు పాడుతూ కలిగిఉండాలి". - కీర్తనలు 33: 3

## నూతనమైనవి మనకు ఉంటే కలిగే లాభాలు

- " పక్షిరాజు వలె అలయక పరిగెత్తాము". - యెషయా 40:31
- " మరణము పొందకుండా ఉంటాము". - యెహెజ్కేలు 18:31, 32
- " రూపాంతరము పొందుకుంటాము". – రోమా 12:2
- "మనలను రక్షిస్తాడు" - తీతు 3:5

## ప్రభువు నుండి వచ్చే నూతనమైనవి

- ఒక దినాన సమస్తము నూతనమైనవి చేయబోతున్నాడు - ప్రకటన 21:5
- నూతనమైన యెరుషలేము అను పరిశుద్ధపట్టణం - ప్రకటన 21:2
- నూతనమైన పరలోకానికి వెళ్లగలిగే మార్గము - హెబ్రీ 10:19
- నూతనమైన కార్యాలు - యిర్మీయా 31:22
- నూతన హృదయము - యెహెజ్కేలు 36:26

ఈ లోకములో నూతనమైనది ఏదీ లేదు (ప్రసంగి 1:9) కాని ఆధ్యాత్మిక జీవితంలో మాత్రం నూతనమైనవి చాలా ఉన్నాయి. అలాగే అంతరంగములో నూతనమైనవి పొందవలసినవి అనేకములు ఉన్నాయి కనుక నూతనపరచపడుట మంచిది.